క్లుప్తంగా

ఆలయానికి విరాళం



దాతలను అభినందిస్తున్న గ్రామస్తులు

కొడిమ్యాల: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలానికి చెందిన తమ్మి షెట్టి వెంకటేశ్, వాణి, లక్ష్మిచైత్ర, చందన, ధర ణిల కుటుంబాలు కొడిమ్యాలలో స్థిరపడ్డారు. కాగా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణానికి శనివారం రూ.25వేలు విరాళంగా అందజే శారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెగడపల్లి: మండలంలోని నామాపూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు బీఆర్‌ఎస్ నాయకులు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దీకొండ లావణ్యకు రూ.1.45లక్షలు, నమిలికొండ పద్మకు రూ.60 వేలు, దండబేని లచ్చయ్యకు రూ.22,500 విలువ గల చెక్కులను నాయకు లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్ పాల్గొన్నారు.

కొండగట్టు పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ, అధికారులు

మల్యాల: మండలంలోని ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు దేవస్థానం అభివృ ద్ధిలో భాగంగా ముత్యంపేట శివారులోని వర దకాలువ నుంచి పైపులైన్ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. వరదకాలువ 81 కిలోమీటర్ నుంచి 1.8 కిలోమీటరు దూరం లోని సంతోళ్ల లొద్ది వరకు రూ.9.37కోట్ల విలువైన పైపులైన్ పనులకు జెడ్పీటీసీ కొండప ల్క ల రాంమోహన్‌రావు, సర్పంచ్ బద్దం తిరు పతిరెడ్డితో కలిసి అధికారులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఈఈ సుధాకిరణ్, డీఈఈ తిరుపతి పాల్గొన్నారు.

మహిళా సంఘం సభ్యుల చేయూత



నగదు అందజేస్తున్న సంఘం సభ్యులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామా నికి చెందిన కొల్లూరి లహరి భర్త చంద్రశేఖర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. కాగా వారి పేదరికాన్ని తెలుసుకున్న ఇటిక్యాలలోని వెలుగు గ్రామైక్య సంఘం సభ్యులంతా కలిసి శనివారం రూ.20వేలు అందజేశారు. వీవోలు బోగ లావణ్య, ఎద్దండి లస్మ, తాలుక లావణ్య, విజయ, సృజన, వెంకటమ్మ పాల్గొన్నారు.

కూచిపూడిలో ప్రతిభ



బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

రాయికల్: హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ వేదికలో పద్మశ్రీ గ్రహీత డాక్టర్ శోభానాయుడు జన్మదిన వేడుకల సందర్భం గా నిర్వహించిన కూచిపూడి నృత్య విభాగంలో రాయికల్‌కు చెందిన బొమ్మకంటి అంజనశ్రీ, ప్రతిష్ఠ, వర్శిణి ప్రతిభ కనబరిచారు. వీరికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాస్టర్ మచ్చ దేవదాసు పల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మల్లాపూర్: సర్పంచ్ కొంపెల్లి సరోజన కుటుం బాన్ని ఆదుకోవాలని టీడీపీ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని గొర్రెపల్లిలో సర్పంచ్ సరోజన కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.సాదుల్లా, సీనియర్ నాయకులు నిమ్మల రాములుతో పాటు మేడిపట్ల అశోక్, సకినపెల్లి సాయిలు, నూనె రమణయ్య, కాకర్ల మాధవ్ రెడ్డి, బాలె మారుతి, మహదేవ్ రఫీ, ఉద్దీన్, గజల్ రాజు, గణేశ్, నజీర్, సత్యనారాయణ, రాజిరెడ్డి, గఫూర్, బర్రన్న, రమేశ్ పాల్గొన్నారు.

కవయిత్రి..కటుకం కవిత

- సాహితీ రంగంలో తనదైన ముద్ర వేసిన టీచర్
- కైతికాల ప్రక్రియతో కైతిక కౌముది పుస్తకావిష్కరణతో రచయిత్రిగా గుర్తింపు
- ఉత్తమ కవయిత్రిగా, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డులు
- సాహితీ సంస్థల అపూర్వ పురస్కారాలు సొంతం

సండే స్పెషల్

కోరుట్లటౌన్: పేరుకు తగినట్లుగా విద్యా ర్థి దశలోనే కవితలు రాయడం, పాడడం జీవన విధానంలో భాగంగా అలవాటు చేసు కుంది. తెలుగు సాహితీ రంగంలో తనదైన ప్రతిభతో మహిళా కవయిత్రిగా గుర్తింపు సాధించింది పట్టణంలోని ప్రకాశం రోడ్ కాల నీకి చెందిన కటుకం కవిత. విద్యార్థి దశ నుం చే కవితలు, గేయాలు రాయడం, పాటలు పాడడం ప్రారంభించింది. కైతికాలు, హరివిల్లు, తేనీయలు, మధురిమలు, మణిపూ సలు, గజల్స్, గేయ కవితలు, ఏకపది, ద్విపది, త్రిపది ప్రక్రియలలో శతకాలు రాసిం ది. ఈ క్రమంలో సాహితీ సంస్థలు కవితకు కై తిక కవిమిత్ర, సాహితీ మిత్ర, కవిరత్న, కవితా భూషణ్ బిరుదులతో సన్మానించాయి.



శ్రీశ్రీ పురస్కారం అందుకుంటున్న కటుకం కవిత

కుటుంబం-చదువు..



'కైతిక కౌముది' పుస్తకావిష్కరణ

- తల్లిదండ్రులు కటుకం సంగయ్య-అనసూయ డిగ్రీ చదువుతున్న కవితకు పెళ్లి సంబంధం కుదరడంతో పిన్నంశెట్టి శ్రీధర్‌తో వివాహం జరిపించారు. తెలుగు భాషమీద మమకారం, భర్త ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివింది. ఎం.ఏ. తెలుగు పీజీ పూర్తయింది. తెలుగు పండిట్ ట్రెనింగ్ చేసింది. పట్టుదల తో డీఎస్సీ పరీక్షలు రాసిన కటుకం కవిత 2009లో ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.

సాహితీ ప్రస్థానం..

- కటుకం కవిత సభా వేదికల్లో తన వాక్చాతు ర్యంతో చక్కటి వ్యాఖ్యాతగా గుర్తింపు సాధిం చింది. కోరుట్ల సినారె కళాభవన్‌లో ఎన్నో కవి సమ్మేళనాల్లో కవితలు చేసి మెప్పు పొం దారు. రాష్ట్ర, జాతీయస్థాయి కవితా సమ్మేళ నాల్లో స్వీయరచన కవితల కవితా గానంతో సాహితీవేత్తల అభిమానం పొందారు. తెలుగు టీచర్‌గా పని చేస్తూ, సాహితీ ప్రస్థానం కొనసాగించారు. ఈక్రమంలో కవితకు గొప్ప కవయిత్రిగా పేరు వచ్చింది.

కటుకం కవిత, రచనలు..

- కైతికాలు ప్రక్రియలో కైతిక కౌముది పుస్తకం ఆవిష్కరణ జరిగింది. బంగారు హరివిల్లు (హరివిల్లు ప్రక్రియలో), కవన తేనీయలు(తేనీయలు ప్రక్రియలో), కవితా మణిపూసలు (మణిపూసల ప్రక్రి యలో)
- జీవన మధురిమలు (మధురిమ ప్రక్రియ లో), కవన మంజరి (వచన కవితలు) పుస్తకాలు ముద్రణకు సిద్ధంగా ఉన్నాయి.

అవార్డులు-పురస్కారాలు..

- 2016లో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సన్మానం
- 2017లో ప్రపంచ తెలుగు మహాసభలో జిల్లా, రాష్ట్రస్థాయి సన్మానం.
- 2018లో భారతీ సాహిత్య ఉగాది పురస్కారం.
- ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు, జాతీయ స్థాయి ఘంటసాల జీవన సాఫల్య పుర స్కారం.
- 2019లో రాష్ట్రస్థాయి అలిశెట్టి ప్రభాకర్ సాహితీ పురస్కారం.
- సాహితీ విశిష్ట సమ్మాన్ జాతీయస్థాయి అవార్డు.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో కలెక్టర్ శరత్ చేతుల మీదుగా ఉత్తమ కవ యిత్రిగా సన్మానం.
- కళాశ్రీ రాష్ట్రస్థాయి ఉగాది పుస్కారం.
- డాక్టర్ అంబేడ్కర్ రత్న పురస్కారం.
- శ్రీశ్రీ ప్రతిభా పురస్కారం.
- సాహితీ మిత్ర జాతీయ పురస్కారం.
- 2023లో రాష్ట్రస్థాయి సావిత్రిభాయి పూలే అవార్డు.

సమాజంలో మార్పుకోసం..



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ఆలోచనలు వెలికితీసి, వారి భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తాను. సాహితీ రంగంలో నిరంతర ప్రేరణతో రచన లు చేస్తాను. మహిళల్లో చైతన్యం తెచ్చి సమాజంలో మార్పు కోసం కృషిచే స్తాను. కవిత పేరు సార్థకం చేసుకుంటాను.

– కటుకం కవిత, తెలుగు టీచర్, కోరుట్ల

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: మన బస్తీ.. మన బడితో ప్రభుత్వ పాఠశా లలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ అన్నారు. ఈ మేరకు శనివారం జగిత్యాలలోని 47, 48వ వార్డులోని టీఆర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో రూ.10కోట్లతో పాఠశాలలో మౌలిక వసతులు అభి వృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. యక్షగాన కళాకారుల భవన నిర్మాణానికి నిధులు కేటాయిం చాలని చిందు కులస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ చాం ద్‌పాషా, కూతురు రాజేశ్, కమిషనర్ నరేశ్, డీఈ రాజేశ్వర్, ఎంఈవో గాయత్రి పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు రాష్ట్రానికే ఆదర్శం

జగిత్యాల: డబుల్‌బెడ్రూం ఇళ్లు రాష్ట్రానికే ఆదర్శ మని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం జగిత్యాలలోని నూకపల్లిలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూం ఇళ్లను ఆయన పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో 4520 డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతు న్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నరేశ్, డీఈలు రాజేశ్వర్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

జగిత్యాలక్రైం: అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

అవగాహన పెంచాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అగ్నిమా పక వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి కొమురయ్య, కౌన్సిలర్ ముస్కు నారాయణరెడ్డి, చుక్క నవీన్, కమిషనర్ డాక్టర్ నరేశ్, డీఈ రాజేశ్వర్, కార్మిక విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, మతిన్, వంశీ, బాబు, అజార్, లక్ష్మినారాయణ, మల్లారెడ్డి, అడు వాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాయికల్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి పట్టణంలోని షాదీఖానాలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశా రు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్‌చైర్మన్ రమాదేవి, పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్, మండల



రాయికల్: ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సంజయ్

అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు కాంతారావు, శ్రీధర్ రెడ్డి, మహేశ్‌గౌడ్, సత్యనారాయణ, మహేందర్, సా యి, సింగిల్‌విండో చైర్మన్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాతో మెరుగైన వైద్యం

రాయికల్: బస్తీ దవాఖానాతో పట్టణంలోని నిరుపేద లకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే సం జయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఆయన ప్రారంభించారు. అదనపు కలెక్టర్ లత, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, డీఎంహెచ్‌వో శ్రీధర్, వైస్‌చైర్మన్ గండ్ర రమాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, కౌన్సిలర్లు మ్యాకల అనురాధ, కాంతారావు, శ్రీధర్‌రెడ్డి, మహే శ్‌గౌడ్, సత్యనారాయణ, సాయికుమార్, కమిషనర్ సంతోష్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉదయశ్రీ, యూత్ నాయకులు మోర రాంమూర్తి, అనిల్, బాబా, రాజేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు

జగిత్యాల: సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు చేస్తు న్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పావని ఆస్పత్రిలో వృద్ధులకు కం టి శస్త్ర చికిత్సలు చేశారు.

✦కేంద్రం నిర్వహణకు అనుమతివ్వాలి

జగిత్యాలరూరల్: మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన మంజునాథ గ్రామైక్య సంఘం సభ్యులకు గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేం ద్రం నిర్వహించేందుకు అనుమతించాలని శనివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మహిళా సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం సమర్పిం చారు. సర్పంచ్ బోనగిరి నారాయణ, రైతుబంధు స మితి మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

✦యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి

మల్లాపూర్: యువత సన్మార్గంలో ముందుకెళ్లాలని పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మండలంలోని చిట్టాపూ ర్‌లో క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు.

✦విద్యార్థుల సంబరాలు

జగిత్యాల: పట్టణంలోని రవీంద్ర ప్లేస్కూల్‌లో రం గోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. నిర్వాహకులు సుమన్‌రావు, శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు పాల్గొన్నారు.

✦ప్రశ్నపత్రాల లీకేజీ పక్కదారి

మల్లాపూర్: బీఆర్‌ఎస్, బీజేపీల డ్రామాలతో టీఎస్‌పీఎస్సీ, ఎస్సెస్సీ ప్రశ్నపత్రాల లీకేజీని పక్క దారి పట్టిస్తున్నారని పీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు ఆరోపించారు. ఈ మేరకు శనివారం మండలంలోని రేగుంటలో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30లక్షల మంది యువత జీవితాలతో ముడిపడిన ప్రశ్నపత్రాల లీకేజీపై సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించక పోవడం దారుణమన్నారు. నాయకులు బద్దం అశోక్‌రెడ్డి, ఎండీ.జాఫర్ పాల్గొన్నారు.

✦ప్రైమరీ స్కూళ్లలో వార్షిక వేడుకలు

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, పోతారం, బట్టపల్లి గ్రామాల్లో శనివారం ప్రీస్కూల్ చిన్నారులకు వార్షిక వేడుకలు నిర్వహించారు. సర్పంచ్‌లు లక్ష్మి, రామారావు, లక్ష్మి పాల్గొన్నారు.

✦హైస్కూల్లో వీడ్కోలు పార్టీ

కథలాపూర్: మండలకేంద్రంలో మాస్టో హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ నిర్వ హించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎస్సై శ్వేత, మాస్టో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రం జిత్ పాల్గొన్నారు.

బెయిల్‌పై విడుదలైన నాయకుడికి సన్మానం

జగిత్యాలరూరల్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామా నికి చెందిన బీజేపీ నియోజకవర్గ నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బం డి సంజయ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ సన్మానించారు. బీజేపీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి నిరసన గా జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడని పన్నాల తిరుపతిరెడ్డిని కేసు పెట్టి జైలుకు తరలిం చారు. 27రోజుల తర్వాత తిరుపతిరెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగ మార్చ్ ర్యాలీలో పాల్గొనగా ఎంపీ బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్ తిరుపతిరెడ్డిని సన్మానించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దాత

కథలాపూర్: మండలంలోని భూషణరావుపే టలో బస్టాండ్ ఏరియాలో దాత సహ కారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారం భించారు. గ్రామానికి చెందిన ముత్యాల బ్రహ్మయ్య -అమృతల జ్ఞాపకార్థం వారి కుమారుడు ముత్యాల మురళి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయ కులు గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, గడ్డం దేవారెడ్డి, చిన్నా రెడ్డి, తీట్ల శంకర్, ఏనుగు సంపత్, సూర్నేని ముర ళీధర్‌రావు, భాస్కర్, ఇస్తార్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా నీటిట్యాంకు నిచ్చెన



బుగ్గారం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న నీటిట్యాంకుకు గల ఇనుప నిచ్చెన ప్రమాదకరంగా మారిం ది. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన నిచ్చెన కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. బాగా గాలివీచిన సమయంలో నిచ్చెన పడే ప్రమాదం ఉందని స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే దీన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అన్ని మతాల పండుగలకు ప్రాధాన్యం



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం రంజాన్ పండుగ నేప థ్యంలో ప్రభుత్వం అందించిన దుస్తులను ఎమ్మెల్యే రవిశంకర్ పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్ని మతాల పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జపగం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును తరలించాలి



ధర్నా నిర్వహిస్తున్న కాలనీవాసులు

రాయికల్: పట్టణంలోని ఒడ్డెరకాలనీ సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాలనీవాసులు సుమారు 3గంటల పాటు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి మాట్లా డుతూ డంపింగ్‌యార్డుతో వచ్చే దుర్వాసనతో కాల నీవాసులు వ్యాధుల బారిన పడుతున్నారని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని ఆరోపించారు. విషయం తెలుసు కున్న కమిషనర్ సంతోష్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. నాయ కులు శంకర్, రాము, పోచయ్య, రాజారాం, వెంక టేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను నియమించాలని డిమాండ్



ఆందోళన చేస్తున్న కమిటీ సభ్యులు

మెట్‌పల్లి: రెవెన్యూ డివిజన్‌కు సబ్ కలెక్టర్‌ను నియ మించాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి నియోజకవర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేడ్కర్ పార్కులో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డివిజన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇన్‌చార్జి అధికారులతో పరిపాలన వ్యవహారాలు నడిపించడం సరికాద న్నారు. రెగ్యులర్ అధికారి లేకపోవడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం సబ్ కలెక్టర్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో తోకల సత్యనారాయణ, నాంపల్లి గట్టయ్య, గుంటుక గంగాధర్, అంజయ్య, దేశరాజు దేవలింగం, మార్గం లింగారెడ్డి, గోరుమం తుల సురేందర్, దొంతుల చిన్నయ్య పాల్గొన్నారు.

కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సయ్య



బద్ది నర్సయ్య

కోరుట్ల: కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బద్ది నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అడ్‌హక్ కమిటీ సభ్యులు నన్నపనేని శీనివాసరాజు, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కొంపల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా బైరి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా సుతారి శ్రీనివాస్, కోశాధి కారిగా చిలివేరి రాజశేఖర్, క్రీడా, సాంస్కృతిక కార్య దర్శిగా ఎండీ ఎజాజ్, లైబ్రరీ కార్య దర్శిగా చింతకింది ప్రేమ్‌కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మచ్చ వెంకటరమణమూర్తి, తోట ఆంజనేయులు, వందన, జూని యర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వనతడుపుల అరుణ్‌కుమార్, సంగ విజయసాయి, ఎండీ ఫసియుద్దీన్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



వివరాలు వెల్లడిస్తున్న ఎన్నికల అధికారులు

మెట్‌పల్లి: మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి శనివారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. అధ్యక్ష పదవికి మాజీ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రితో పాటు అలాల సత్యనారాయ ణ, బర్ల లక్ష్మణ్ పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారు లు మగ్గిడి వెంకటనర్సయ్య, వడ్డెపల్లి శ్రీనివాస్, రాజ్‌మహమ్మద్ తెలిపారు. కాగా ఉపాధ్యక్షుడిగా ఒజ్జెల శ్రీనివాస్, కోశాధికారిగా మేడిచెర్ల సుమలత, స్పోర్ట్స్ సెక్రటరీగా బిగుల్ల శంకర్, కల్చరల్ సెక్ర టరీగా నల్ల రాజేందర్, లైబ్రరీ సెక్రటరీగా మగ్గిడి హరిభూషణ్, మహిళా న్యాయవాదుల రిప్రజంటేటి వ్‌గా కాజిపేట స్రవంతి, కార్యవర్గ సభ్యులుగా బోడ లక్ష్మణ్, తీగల శ్రీధర్, రజాక్ ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



విన్యాసాలు ప్రదర్శిస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అగ్నిమాపక అధికారి మల్లికార్జున్ సూచించారు. ఈ మేరకు వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆర్టీసీ బస్‌స్టేషన్, డిపో చౌరస్తా, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో అవ గాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. అలాగే కరపత్రాలు పం పిణీ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు 08725-235101, 8712699236, 8712699237 అనే నెం బర్లకు ఫోన్ చేసి తెలపాలని ఆయన సూచించారు.

శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం

మల్లాపూర్: మండలంలోని రేగుంటలో శనివారం శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం, ఆలయ వార్షికోత్సవ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఉత్సవాల్లో పీసీసీ డెలిగేట్ సభ్యులు జువ్వాడి నర్సింగరావు, కల్వకుంట్ల సుజిత్‌రావు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ కుందేల్ల నర్సయ్య, ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, తెలం గాణ జాగృతి యువత జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్, మాజీ సర్పంచ్‌లు నిమ్మల భూమారెడ్డి, రం గు రామాగౌడ్, నాయకులు సార్ల జితేందర్, కాల సాని రాజన్న, బద్దం అశోక్, సురకంటి తిరుప తిరెడ్డి, నాయకులు ఇనుగుర్తి సరిత, అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీసు

ఇబ్రహీంపట్నం: మండలంలో పనిచేస్తున్న జూని యర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరి యడ్ పూర్తయింది. రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో కృపాకర్‌కు సమ్మె నోటీసు అందచేశారు. సీనియర్ కార్యదర్శులకు పదోన్నతి కల్పించాలని, 317 జీవోతో నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మం డల అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాణి, సంఘం సభ్యులు వినయ్‌కుమార్, శ్రీలత, రాకేశ్, దివాకర్, మనోజ్, నిరోష, మౌనిక, ప్రసాద్, సరిత, రాజశేఖర్, రమేశ్, గంగలక్ష్మణ్ పాల్గొన్నారు.